తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
సోమవారం 7 అక్టోబర్ 2024
పేజీలు : 20



# ప్రతిపక్షాలకు ట్విస్ట్

రేవంత్ దెబ్బకు ప్రతిపక్షాలు బిత్తరపోయాయా ?

ఇప్పటివరకు నోరిప్పలేకపోయిన ప్రతిపక్షాలు?

మూసీప్రాంతాల్లోని ప్రజల కోసం ఏం చేద్దామో?చర్చిద్దాం?రండి?

ప్రత్యామ్నాయం ఏమిటి ? ఇళ్ళు కట్టిద్దామా?మూసీని మూసేద్దామా?

రండి సలహాలు, సలహాలివ్వండి ప్రతిపక్షాలను కోరిన రేవంత్!

చర్చలకు పిలిస్తే ప్రతిపక్షాల నేతలు హాజరవుతారా?అన్న చర్చ.

ప్రత్యేకప్రతినిధి
ప్రజాజ్యోతి

రేవంత్ ట్విస్టు దెబ్బకు ప్రతిపక్షాలు బిత్తరపోయాయా ? తాజా పరిణామాలను గమనిస్తే అలాగే అనిపిస్తోంది. ఎందుకంటే రేవంత్ ట్విస్టు దెబ్బకు ఇప్పటివరకు ప్రతిపక్షాలు నోరిప్పలేకపోయాయి. ఇంతకీ విషయం ఏమిటంటే మూసీ రివర్ ప్రాజెక్టు డెవలప్మెంట్ కు సంబంధించి బాధితులకు ఏ విధంగా న్యాయంచేయాలో చెప్పమని ప్రతిపక్షాలను రేవంత్ కోరారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజల కోసం ఏం చేద్దాం ? అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ప్రత్యామ్నాయం ఏమిటి ? ఇళ్ళు కట్టిద్దామా ? మూసీని అలాగే వదిలేసి మూసేద్దామా ? చర్చకు వచ్చి సలహాలు సూచనలు ఇవ్వండని ఈటల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావును రేవంత్ కోరారు. మూసీనది ప్రాంతంలోని పేదల్లో ఎవరినీ నిర్వాసితుల్ని చేయబోమని రేవంత్ హామీ ఇచ్చారు. కేవలం తమ ఆస్తులు, ఫాంహౌసులు కాపాడుకోవటానికి మాత్రమే పేదలను ప్రతిపక్షాల నేతలుకవచంలో వాడుకుంటున్నట్లు మండిపడ్డారు.బాధితులు ప్రతిపక్షాల నేతలు చెప్పే మాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసిన విశయం తెలిసిందే! పేదల కష్టాలు, కన్నీళ్ళు తెలీకుండానే తాను ముఖ్యమంత్రిని అయ్యానా? అని ప్రతిపక్షాల నేతల్ని నిలదీశారు. మూసీప్రాంతంలో ఉంటున్న నివాసితులను ఖాళీలు చేయిస్తే బాధపడతారని తనకు తెలీదా అని ధ్వజమెత్తారు. నదికి వరద వచ్చినపుడు - మిగతా2లో



# చీరలు పాయే!
# పైసలూ పాయే!

బతుకమ్మ కానుక ఏదీ రేవంతన్నా!

ప్రతి ఏటా బతుకమ్మ పండుగ లోపే ప్రభుత్వం చీరలు పంపిణీ!

చీరలకు బదులు రూ.500 చొప్పున తరపున ఇస్తారని ప్రచారం

పండుగ దగ్గర కొచ్చినా ప్రస్తావనలేని బతుకమ్మ కానుక

చీరలు,పైసలులేకుండా బతుకమ్మ జరుపుకోవాలా?అన్న గుసగుసలు

2



# ప్రతిపక్షాలకు ట్విస్ట్

-మొదటిపేజీ తరువాయి

ఇళ్ళు కూలిపోయి, ప్రాణాలు పోతే ప్రతిపక్షాలకు బాగుంటుందా అని మండిపడ్డారు. భవిష్యత్తుల్లో నిర్వాసితుల్లో ఎవరికీ ఎలాంటి కష్ట,నష్టాలు జరగకూడదనే ప్రభుత్వం గట్టిగా డిసైడ్ అయి బాధితులకు వేర్వేరు ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించి ఇక్కడి నుండి ఖాళీచేయిస్తున్నట్లు చెప్పారు. మూసీనదిలోని నీళ్ళంతా విషమయమైపోయిందన్న విషయం అందరికీ తెలుసన్నారు.

విషపూరితమైపోయిన నదిని ప్రక్షాళన చేసి మంచినీటి నదిగా మార్చేందుకు తమ ప్రభుత్వం గట్టిగా నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నదిని ప్రక్షాళన చేయాలంటే ముందు నదికి రెండువైపులా ఉన్న వారిని ఖాళీ చేయించక తప్పదు కదా అని ప్రశ్నించారు.

ఆక్రమణలను తొలగించి, ప్రక్షాళన మొదలుపెట్టి మళ్ళీ మూసీకి పూర్వవైభవం తీసుకురావాలంటే ప్రభుత్వం చాలా సమస్యలను ఎదుర్కోవాల్సుంటుంది అన్న విషయం తమకు తెలుసని రేవంత్ అన్నారు. మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టును ప్రభుత్వం అమలుచేసి తీరుతుంది కాబట్టి ప్రతిపక్షాలు మంచి సలహాలు ఇవ్వాలని రేవంత్ కోరారు. నిజానికి రేవంత్ ఇచ్చిన ట్విస్టును ప్రతిపక్షాల నేతలు ఏమాత్రం ఊహించలేదనే చెప్పాలి. ప్రతిపక్షాల నేతలతో మాట్లాడే బాధ్యతనురేవంత్ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీద పెట్టారు.

మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు విషయంలో ప్రతిపక్షాల నేతలను రేవంత్ చర్చలకు పిలుస్తారని ప్రతిపక్షాల నేతలు అనుకోలేదు. ఎందుకంటే బీఆర్ఎస్ పదేళ్ళ హయాంలో ఏ సందర్భంలో కూడా ఒక్కసారంటే ఒక్కసారి కూడా కేసీఆర్ ప్రతిపక్షాలతో సమావేశం అయ్యింది లేదు. అఖిలపక్ష సమావేశానికి ప్రతిపక్షాలు డిమాండ్లు చేసినా కేసీఆర్ లెక్కచేయలేదన్న విషయం అందరికీ తెలిసిందే. కాబట్టి ఇపుడు రేవంత్ కూడా ప్రతిపక్షాలను ఏ విషయంలో కూడా లెక్కలోకి తీసుకోరనే అనుకున్నారు. అలాంటిది ప్రతిపక్షాల ఆలోచనలకు భిన్నంగా రేవంత్ మూసీనది ప్రక్షాళన విషయంలోచర్చలకు పిలిచేటప్పటికి ఏమిచేయాలో?అర్ధంకాక అయోమయంలోపడ్డట్లు తెలుస్తోంది

మూసీనది ప్రక్షాళనను వద్దని ప్రతిపక్షాలు చెప్పలేవు. ప్రక్షాళన సమయంలో నివాసితులను అక్కడినుండి ఖాళీ చేయించక తప్పదని కూడా అందరికీ తెలుసు. నివాసితులను ఎందుకు ఖాళీ చేయించాలంటే నదికి రెండువైపులా జనాలు ఆక్రమణలు చేసేయటంతో నది కుచించుకుపోయింది. అందుకనే నదికి పూర్వవైభవం తీసుకురావాలంటే వెడల్పుచేయాలి. నదిని వెడల్పుచేయాలంటే రెండువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించక తప్పదు. ఇపుడు రేవంత్ ప్రభుత్వం చేస్తున్నది ఇదే. కాబట్టి రేవంత్ ప్రభుత్వం చేస్తున్న పనులకు అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాల నేతలు చెప్పటానికి ఏమీ ఉండదు.

ఎందుకంటే మూసీ రివర్ ప్రాజెక్టును అసలు మొదలుపెట్టిందే కేటీఆర్. కేటీఆర్ మంత్రిగా ఉన్నపుడు మూసీ ప్రాజెక్టును మొదలుపెట్టారు. అయితే పనులు ముందుకు పడలేదంతే. రెండువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని, నదిని వెడల్పు చేయాలని, మురికికూపంగా మారిన నదిని శుద్దిచేసి మళ్ళీ మంచినీటి నదిగా మార్చాలని ప్లాన్ చేసి దీనికోసం ప్రత్యేకంగా కార్పో రేషన్ పెట్టిందే కేటీఆర్. కాకపోతే ఇపుడు బీఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉంది కాబట్టి, అదే ప్రాజెక్టును రేవంత్ టేకప్ చేయటాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేక పోతున్నారు. అందుకనే బాధితుల పక్షాను పోరాడుతామంటున్న ప్రకటనలు ఇచ్చి ప్రభుత్వంపై రెచ్చి పోతున్నారు.ప్రభుత్వంపైకి ఈటల రాజేందర్, కేటీఆర్,హరీష్ రావు లు రెచ్చగొడుతున్న విషయంతెల్సిందే! అందుకే మూసీప్రాజెక్టు సుందరీకరణ పై రేవంత్ ప్రతిపక్షాలను ప్రత్యేకించి ఈటల రాజేందర్, కేటీఆర్, హరీష్ ను చర్చలకు పిలిచి సూచనలు, సలహాలు తీసుకోమని భట్టి విక్రమార్కకు చెప్పింది. మరి ఉపముఖ్యమంత్రి చర్చలకు పిలిస్తే ప్రతిపక్షాల నేతలు హాజరవుతారా ? హాజరైతే ఏమి సూచనలిస్తారు ? ఏమి సలహాలిస్తారనే విషయం ఇపుడు ఆసక్తిగా మారింది. మొత్తానికి ప్రతిపక్షాలను చర్చలకు పిలిచే పేరుతో రేవంత్ పెద్ద ట్విస్టే ఇచ్చారని చెప్పాలి.

## చీరలు పాయే!పైసలూ పాయే!

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ఉన్న ప్రాధాన్యం అంతాఇంతా కాదు. ఏటా మహిళలంతా బతుకమ్మ పండుగ కోసం ఎదురుచూస్తుంటారు. తొమ్మిది రోజులపాటు అంతా ఒకదగ్గర చేరి ఆడిపాడుతుంటారు. ఇప్పటికే రాష్ట్రమంతటా బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మరో నాలుగు రోజుల్లో సద్దుల బతుకమ్మను కూడా జరుపుకోబోతున్నారు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్పై మహిళల్లో ఒకింత చర్చ నడుస్తోంది. ఏటా బతుకమ్మ పండుగ వస్తోందంటే ప్రభుత్వం తరఫున రేషన్ కార్డులు కలిగిన మహిళలకు చీరలు పంపిణీ చేసేవారు. ఒక్కో మహిళకు ఒక్కో చీరను అందించేవారు. అలా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇస్తున్నారు. అంటే పదేళ్లుగా మహిళలకు చీరలు అందిస్తున్నారు. ఆడబిడ్డకు బతుకమ్మ కానుక అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చీరలను అందించింది. ఏటా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం లోనే మహిళలకు చీరలు అందేలా చర్యలు తీసుకునే వారు.

అయితే పదేళ్ల తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. వచ్చినప్పటి నుంచి ఆయా స్కీములను అమలు చేస్తున్నప్పటికీ బతుకమ్మ చీరలను పక్కన పెట్టేశారు. గత ప్రభుత్వం హయాంలో చీరల పథకంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా సందర్భాల్లో ఆరోపించారు. వాటికి సంబంధించి విచారణ సైతం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. దాంతో ఈ ఏడాది నేతన్నలకు బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ ఇవ్వలేదు. నేతన్నలు కూడా బతుకమ్మ చీరలను తయారుచేయలేదు. కట్ చేస్తే ఈ ఏడాది బతుకమ్మ చీరలకు బదులు ఒక్కో మహిళకు రూ.500 చొప్పున ప్రభుత్వం తరఫున ఇస్తారని ప్రచారం జరిగింది. రాష్ట్ర మహిళలు కూడా అలానే భావించారు. చీరలు ఇవ్వకపోయినప్పటికీ డబ్బులు ఇస్తున్నారని తెలియడంతో కాస్త సంతోషం పడ్డారు. కానీ పండుగ ముగిసేందుకు సమయం దగ్గర పడుతున్నపటికీ ఇంతవరకు రేవంత్ సర్కార్ నుంచి బతుకమ్మ కానుక ప్రస్తావన రావడం లేదు. దీంతో ప్రభుత్వం నుంచి చీరలు లేకుండా పైసలు లేకుండా బతుకమ్మను జరుపుకోవాల్సి వస్తోందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# మూసీ మద్దతుగా నల్గొండ రైతులు

**నల్గొండ :** మూసీ ప్రక్షాళన అంశం ఇప్పటికే రాజకీయ మంటలు రేపుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల సవాళ్ళ, ప్రతిసవాళ్లకు వేదికగా నిలుస్తోంది. మూసీ రివర్ బెడ్ లోని ఆక్రమణలను తొలగించడం, మూసీ మురుగు నీటి శు ద్ధీకరణ, సుందరీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50లక్షల కోట్ల ప్రాజెక్టుకు డిజైన్ చేసింది. మూసీ నదిపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్న రైతులు ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో ఉన్నారు. మూసీ ప్రక్షాళన విషయంలో ప్రతిపక్షాలు రాద్దాంతం చేస్తున్నాయని.. జిల్లా రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని నిర్ణయించుకు న్నారు. కాలుష్య కూపంగా మారిన మూసీ నదిని ప్రక్షాళనకు జరిగిన ప్రయత్నాలు చాలా తక్కువ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకింత ప్రయత్నించినా అది నివేదికలు, అంచనాల దశ దాటలేదు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లా ప్రజల జనజీవనంతో పెనవేసుకున్న మూసీ నది నీరు.. ఇపుడు విషతుల్యంగా మారింది. ఏళ్లుగా మూసీ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల సంఖ్య తక్కువేం కాదు.నకిరేకల్ నియోజకవర్గం సోలిపేట గ్రామం వద్ద మూసీ నదిపై మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టును 1960ల్లోనే నిర్మించారు. గతంలో ఈ నది నీరు సాగు, తాగు, పాడి, మత్స్య రంగాలకు ఉపయోగపడేది. హైదరాబాద్ దాటి వచ్చాక ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మూసీపై 24 కత్వాలు నిర్మించారు. వీటి ద్వారా సాగు నీరు అందేది. ఇదే మూసీ నీటిపై ఆధారపడిన ఆసిఫ్



నహర్ వంటి చిన్న తరహా ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వలూ ఉన్నాయి. కానీ.. కాలుష్య నీటితో పండించిన పంటలను మార్కెట్లో అమ్ముకో లేని దుస్థితి నెలకొంది.అంతర్జాతీయ నగరంగా పేరున్న హైదరాబా ద్లో మూసీ దుర్గంధాన్ని వెదజల్లుతోంది. మానవ వ్యర్ధాలు, ఔషధ, రసాయన పరిశ్రమల వ్యర్థాలతో విషతుల్యం గా మారిన మూసీ నీరు ప్రజలకు అనారోగ్యాలను పంచుతోం ది. ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం మూసీ శుద్దీకరణ, సుందరీక రణకు నడుం కట్టడంతో మూసీ పరీవాహక ప్రాంతాల వాసుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. మూసీ ఆక్రమణల తొలగింపు వివాదాస్పదం కావడం, ప్రతిపక్షాలు ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ నిర్వాసితుల పక్షాన ఆందోళనలకు దిగుతుండడంతో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచేందుకు జిల్లా రైతాంగం సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వం ఎస్టీపీలతో మురికి నీటిని శుద్ధి చేసి, గోదావరి జలాలతో నింపి, రైతులకు మంచినీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతోందని అధికార కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి పరివాహక ప్రాంత ప్రజలను కాలుష్యం నుంచి విముక్తి కలిగించాలని ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతుంటే, ప్రతిపక్షాలు కుట్రలు పన్ని అడ్డుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతిపక్ష నాయకులు రైతులను, ప్రజలను తప్పుదోవ పట్టించి మూసి ప్రక్షాళన అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టేందుకు రైతాంగాన్ని సమీకరిస్తున్నామని పేర్కొంటున్నారు. ఇప్పటికే అధ్వానంగా తయారైన మూసీ నదిని.. ఇకనైనా శుద్దీకరించి కాపాడుకోకుంటే మూసీ పరీవాహక ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతారన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# జైన విగ్రహాలను సందర్శించిన జైన మత పెద్దలు





**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో పురాతన జైన విగ్రహాలను ఢిల్లీ కి చెందిన జైన మత పెద్దలు ఆదివారం సందర్శించారు. వేల్పుగొండ దేవతల గుట్ట పైన ఉన్న 23వ తీర్థంకుడు పార్శునర్ భగవాన్ విగ్రహాన్ని రెండు నెలల కిందట దొంగిలించారు. అల్లాదుర్గం సీఐ రేణుక టేక్మాల్ పోలీసుల సహకారంతో దొంగిలించిన విగ్రహాన్ని తిరిగి తెప్పించారు విషయం తెలుసుకున్న హైదరాబాద్ ఢిల్లీకి చెందిన జైన మత పెద్దలు మనోజ్ జైన్, ఆసిన్ జైన్ లు కుటుంబ సమేతంగా వచ్చారు. వారితోపాటు జోగిపేట వర్ధమాన్ జైన్ కృష్ణ ప్రసాద్ జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జోగినాథ్ టిఆర్ఎస్ జిల్లా నాయకుడు సుధాకర్ రెడ్డి తో కలిసి టేక్మాల్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న జైన విగ్రహాన్ని పరిశీలించారు. అనంతరం వేల్పుగొండ గ్రామాన్ని సందర్శించి విగ్రహ దొంగలించిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడే ఉన్న రామ మందిర ఆలయం కొండపై ఉన్న భారీ ఏకశిలాపై చెక్కిన కాశీనాథుని విగ్రహాన్ని పరిశీలించారు. ఇలాంటి విగ్రహాలు మరో కొండపై కూడా ఉన్నాయని గ్రామస్తులు వారికి సూచించారు. జైన విగ్రహాలకు ఇక్కడే ఆలయం నిర్మించాలని గ్రామస్తులు కోరారు. పురాతన క్రీస్తు శకం 300 ఏళ్ల నాటి 23వ తీర్థకుడు శ్రీ వార్షినాత్ విగ్రహాలుగా నిర్ధారించారు విగ్రహాలకు ఆలయం లేదా మ్యూజియం గా ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని గ్రామస్తులతో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ దేశ్పాండే గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తుల రద్దీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్6**

కౌడపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఆలయ కమిటీ మాజీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ఇతర సభ్యులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచిది

**-డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి**






**నారాయణఖేడ్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు ఆడటం వల్ల మనిషికి ఎంతో ఆరోగ్యంగా ఉంటాడని డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పట్టణ పరిధిలోని తహసీల్దార్ గ్రౌండ్ లో ఆదివారం కిష్టారెడ్డి ట్రస్ట్ నిర్వహించిన నారాయణఖేడ్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, అనంతరం వారు బ్యాట్ ని తీసుకొని రెండు బంతులు ఆడి ఈ టోర్నమెంట్ నీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటమిలను సహజమని, గెలిచిన ఓడిన బాధపడకూడదు అని అన్నారు, ఓటమి గెలుపు నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కర్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శంకర్ సెట్, రాజేష్, హనుమా%శీ%డ్లు, వివేకానంద, సద్దాం, రామకృష్ణ, నర్సింలు,మాజిద్ కౌన్సిలర్లు, మరియు జూలా నాయక్, మాజీ ఎంపీపీ, నారాయణ జాదవ్, పండరినాథ్ మాజీ ఎంపీటీసీ, ఆరిఫ్, దీపక్ రెడ్డి యువ నాయకులు,సిద్ధ రెడ్డి , ఆకాష్ పాటిల్,శ్రీనివాస్ రెడ్డి, పవన్, వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాన్ని బహిరంగంగా ఉరి తీయాలి

**-ఖేడ్ కురుమ అధ్యక్షులు ప్రభాకర్**

**-నిందితున్ని శిక్షించి బాధితులకు న్యాయం చేయాలి**

**-ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి**




**నారాయణఖేడ్:** కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కడు పేద కుటుంబానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన హత్యాచార ఘటనను కురుమ సంఘం అధ్యక్షులు జివిఎస్ ప్రభాకర్ కురుమ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువన్నపేట గ్రామంలోని సామాజికంగా అభివృద్ధికి నోచుకోని కురుమ కులం గొర్ల కాపార్ల సామాజిక వర్గానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న, నీరు పేద కుటుంబానికి చెందిన మైనర్ బాలిక పై షరీఫ్ అనే వ్యక్తి(20) అత్యాచారానికి పాల్పడటం మానవత్వం మంటగలిపే సంఘటన అని, నిందితున్ని తక్షణమే ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఎంత కఠిన చట్టాలు తీసుకొచ్చినా, ఇలాంటి మానవ మృగాలు ఎక్కడో ఒకచోట ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి మానవ మృగాలను బహిరంగంగా ఉరితీయాలని అన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో అంతా సుభిక్షం





**కొల్చారం** ఆదిశక్తి పరాశక్తి అయినటువంటి దుర్గా భవాని మాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని మండల కేంద్రమైన కొల్చారం శివాలయ ప్రాంగణంలోని దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు .నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గ భవాని మాత లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కొల్చారం మండల కేంద్రంలోని దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించడం అదృష్టంగా భావిస్తున్నా మనీ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో దేదీప్యమానంగా గ్రామమంతా వెలసిల్లాలని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ పూజా కార్యక్రమంలో పాల్గొని మాత కృపకు పాత్రులు కాగలరని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్లూరి నర్సింలు, జూలకంటి నాగేందర్, జూలకంటి సంగమేశ్వర్, జి రాజి రెడ్డి, పెద్దాపురం అశోక్, పెద్దాపురం రమేష్, బొజ్జ వెంకటరమణ, తమ్మలి సంతోష్, సిహెచ్ సంతోష్, ముత్యం రఘు, అశోక్ గౌడ్, పి శ్రీధర్ గౌడ్, సత్యనారాయణ, రాజేందర్ గౌడ్, మాల ధారణ భక్తులు కృష్ణ గౌడ్, క్రాంతి కిరణ్ గౌడ్, దీక్షిత్ గౌడ్, వెంకట్, సాయి కృష్ణ గౌడ్, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# దుర్గామాత మండపం వద్ద అన్న ప్రసాద వితరణ

కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 6



మండల పరిధిలోని దేవులపల్లి లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు శ్రీ లలిత త్రిపుర సుందరిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు దుర్గ మాత కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద ఆదివారం గ్రామానికి చెందిన కుర్మా కవిత కుమార్ లో మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలి

-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 6

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఆదివారం రోజున మండల కేంద్రం లో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గా భవాని మాతకు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలన్నారు పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మెన్ చంద్ర గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా నాయకులు పోల నవీన్ సందీప్ కిషన్ బొంతప్ప రవి సాగర్ రమణ కుత్బోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మను నమ్ముకుంటే అన్ని శుభాలే

-సామాజిక సేవే లక్ష్యం

-మన్నే సాయి చరణ్

కొల్చారం ( ప్రజాజ్యోతి)

మండలం పోతంశెట్టి పల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహ దాత, అప్పాజీపల్లిలో దుర్గామాత మండప నిర్వాహకులకు రూ.20వేల నగదును, ఎమ్ ఎస్ ఆర్ యువసేన అధ్యక్షులు మన్నె సాయిచరణ్ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అప్పాజీపల్లి దుర్గాభవాని ఉత్సవ కమిటీ నిర్వాహకులు సాయిచరణ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో గజినీ వెంకట్ గౌడ్.ధనరాజ్. యాదగిరి. భాగేష్. తిరుపతి నర్సింలు. సురేష్. సురేందర్. యాదగిరి. వేణు. దుర్గాప్రసాద్. ఎగొండా. రాకేష్. రాజు. శరత్. అశోక్. కృష్ణ. శేకులు. ప్రవీణ్. అశోక్. రవీందర్. భూపాల్. దుర్గయ్య. భూమేష్. శ్రీహరి. శివకోటి. ఏ గుండా. మహేష్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం..ధర్మం కోసం

-మెదక్ విభాగ్ ప్రచార ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు



పాపన్నపేట,అక్టోబర్ 06((ప్రజాజ్యోతి):

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ప్రారంభ ఉత్సవాలు ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు.పాపన్నపేట,టేక్మాల్ మండలాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాపన్నపేటలో పదసంచాలన్ భారీ ఎత్తున చేశారు.గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీ చేపట్టారు.ఈసందర్భంగా నెహ్రూ విగ్రహం వద్ద మెదక్ విభాగ్ ప్రచార ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు మాట్లాడారు.ప్రతి ఒక్కరూ దేశం కోసం,ధర్మం కోసం పనిచేయాలని భారతదేశంలో మనం జన్మించడం గర్వకారణమన్నారు.మహిళాలని గౌరవించాలని,ప్రతి ఒక్కరూ సమాజ సేవా భావన కలిగి ఉండాలని,ఏ ఆపద వచ్చినా సహాయ సహకారం అందించేది ఆర్ఎస్ఎస్ అని కొనియాడారు.ఇందులో భాగంగా కంద కార్యవాహ దుర్గేష్,తోట రవీందర్,కృష్ణ రెడ్డి,సుంకరి సాయిలు,కృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి

-ప్రభుత్వ భూమిలో రోడ్డు వేసిన వెంచర్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

-సిపిఐ నాయకుల డిమాండ్..



అక్టోబర్ 6(ప్రజాజ్యోతి)

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి, గణపతి. ఆదివారం నారాయణఖేడ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండలంలో ప్రభుత్వ భూములలో నుండి హరితవనం ప్రైవేట్ వెంచర్ వాళ్ళు రోడ్డు వేసుకుని దర్జాగా వ్యవసాయ భూములను గుంటలు చొప్పున అక్రమదారిలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారని పేరుకున్నారు. ఇందుకు సంబంధించిన రైతులు, పలువురు, ప్రభుత్వ అధికారుల దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వ అధికారులు కూడా వారి వైపే ఉన్నారని ఆరోపనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధించి అధికారులు స్పందించి హరితవనం ప్రైవేట్ వెంచర్ ఓనర్ పై తగిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని వారు అంటున్నారు. ఈ కార్యక్రమంలో అశోక్,సతీష్,రాము సంజీవ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 06



శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,చంద్ర గౌడ్,రమణ గౌడ్,మన్సూర్,నర్సాపూర్ బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ రాజేందర్,బుచ్చేశ్ యాదవ్,రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్,గ్రామ మాజీ సర్పంచ్ రవి,పిల్లుట్ల గ్రామ నాయకులు చింత స్వామి,దామోదర్ రెడ్డి,భవాని ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వనం కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ

కేశంపేట అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)



ఆది పరాశక్తి అయిన మైసమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ కట్ట మైసమ్మ తల్లి విగ్రహావిష్కరణలో పాల్గొనడం అదృష్టం అన్నారు కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో వనం కట్ట మైసమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టించడం అదృష్టంగా భావిస్తున్నామని వారు సంతోషం వ్యక్తం చేశారు అలాగే గ్రామ ప్రజలు పాడిపంటలతో పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో దేదీప్యమానంగా గ్రామమంతా వెలసిల్లాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కేశంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ యానం శ్రీధర్ రెడ్డి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హిందుకు సన్మానం

**- చదువుకు పేదరికం అడ్డు కాదు**

**- దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్**

**చేవెళ్ల అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):**

చదువుకు పేదరికం అడ్డు కాదనే విషయాన్ని హిందు నిరూపించిందని దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ అన్నారు. చేవెళ్ల గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కూతురు హిందు కాళోజీ కళాశాలలో ఎంబిబిఎస్ ఉచిత సీట్ సాధించడంతో చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సాయన్న ఇంటికి వెళ్లి హిందు, సాయన్నను శాలువతో సన్మానించి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఫోటో అందించి అభినందించారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ... చదువుకు పేదరికం అడ్డుకాదని హిందు నిరూపించిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబిబిఎస్ సీట్ సాదించడం గౌరవంగా ఉందని, పట్టుదలతో చదివితే విజయం దక్కుతుందదడానికి నిదర్శనమన్నారు. సాయన్న కుటుంబంలో సరస్వతి పుత్రులు జన్మించారని తెలిపారు. డాక్టర్ అయి పేదలకు వైద్యం అందించాలని హిందు కు సూచించారు. తండ్రి కష్టాన్ని చూసి



పట్టుదలతో చదివి ఎంబిబిఎస్ ఉచిత సీట్ సాధించిన హిందును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి హిందు స్టేషనరీ ఖర్చుల కోసం బురాన్ ప్రభాకర్ రూ. 10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, సీనియర్ పాత్రికేయులు బ్యాగరి గోపాల్, రాకేష్, మధు, కోర్టు యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం నిర్మాణ పనులు పర్యవేక్షించిన నగేష్ షట్కార్

**కల్హేర్ 6 అక్టోబర్ ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో అత్యంత పురాతన శ్రీరామ మందిరం నిర్మాణం ఉన్నది గత కొన్ని సంవత్సరాల నుంచి సరియైన నిర్వహణ లేక శిథిలమై కూలిపోవడం జరిగింది శ్రీరామ మందిరం నిర్మాణానికి ప్రముఖ స్వాతంత్ర కుటుంబ సభ్యులు పర్యవేక్షిస్తూ . శ్రీరామమందిర నిర్మాణ పనులను ఉమ్మడి మెదక్ సంగారెడ్డి జిల్లా మాజీ ప్రణాళికా సంఘం సభ్యుడు నగేష్ షెట్కార్ పరిశీలించారు. నిర్మాణ పనుల తీరును స్వయంగా చూడడం జరిగింది నిర్మాణ పనులను ప్రముఖ శిల్పి కి అడిగి తెలుసుకున్నారు పనులను తొందరగా ముగించి భక్తులకు సౌకర్యార్థం శ్రీరామచంద్రుని దర్శనం త్వరగా కలిగేటట్టు చేస్తామని తెలపడం జరిగింది . కౌన్సిలర్



వివేకానంద, మహేందర్, రాజేష్, మాణిక్ రావు పటేల్, చామకూర పాండు, కొండల్ రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు

# వర్గీకరణపై ఇచ్చిన మాటకు సీఎం కట్టుబడి ఉండాలి

**-రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్స్ అమలు చేయాలి**

**-అనాధ హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బొక్క వెంకటయ్య**

**ముషీరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**

దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్స్ అమలు చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టమైన అదేశలు ఉన్నపటికీని సీఎం పెండింగ్ లో పెట్టడం చాలా బాధాకరం అని అంజలీ తెలంగాణ అనాథల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం సంస్థ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మసనం ఇచ్చిన తీర్పును అనుసరించి ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణను దేశంలోనే మొదట తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి, అవసరమనుకొంటే ఆర్డినేన్స్ తీసుకొచ్చి అమలు చేస్తామని అసెంబ్లీ నిండు సభలో హామీ ఇచ్చి తన దగ్గర ఉన్న విద్యా శాఖకు సంబంధించి డిఏస్సి ఫలితాలను సీఎం ఆగమేఘాల మీద ప్రకటించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 9న వారికీ ఆపాయింట్మెంట్ ఆర్డర్ ఇస్తానని చెప్పి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. ఈ విషయంపై వారు ఈనెల 9న ఎమ్మార్పీఎస్ లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం బషీర్ బాగ్ డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు నల్ల జెండాలతో నిర్వహించబోయే నిరసన కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న అనాధలు పూర్తి మద్దతుగా ఉంటామని ప్రకటించారు. అనాధలకు తల్లీ తండ్రిగా ఉండి ఆదుకొన్నాని అన్నారు. వర్గీకరణ అమలు పెండింగ్ లో పెడితే ఎమ్మార్పీఎస్ కు మద్దతుగా అనాధలం అందరం ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమలు చేస్తామని హెచ్చరించారు. ఇకపై సీఎంతో పాటు కేబినేట్ మంత్రులందరూ తక్షణమే స్పందించి వెంటనే కోర్ట్ ఆదేశాలను అమలు చేసి మాదిగలకు న్యాయం చేసి ఆదుకోవాలన్నారు.




# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ లోని కేవీర్ వెంచర్ మరియు బాచుపల్లి విలేజ్ లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతషలతో ఉండాలని అమ్మవారిని కొరిన లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పద్మ రావు, ఎన్. ఎమ్. సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, చందు గౌడ్, వీరేష్ గౌడ్, శంకర్



రెడ్డి, జి. అశోక్, గోంగూలా నవీన్, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, సుబ్రమణ్యం, హరి వర్ధన్ రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిలుమల సుహాసిని రెడ్డి నియామకం పై హర్షం

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త....**

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 06**



మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా చిలుమల సుహాసిని రెడ్డి నియామకం పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు,శివ్వంపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ,,,,కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర నాయకురాలు అయిన చిలుమల సుహాసిని రెడ్డి కి జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మెన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల మండల పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు,ఈ నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ టైగర్ హనుమంతన్న కు నియోజవర్గం ఇంచార్జ్ ఆవుల రాజ రెడ్డి కి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ,,,,పోరాట పటిమగల సుహాసిని రెడ్డి హయాంలో పార్టీ మరింత బలోపేతం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దుర్గ భవాని మండపం వద్ద అన్నదానం వితరణ



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 06**

శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత కి శాస్త్రుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు,అనంతరం కీ. శే. పైనం శ్రీనివాస్ జ్ఞాపకార్థం వాళ్ళ కుమారుడు పైనం నందు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ రాజుపేట పద్మా వెంకటేష్,పైన యాదగిరి,మాజీ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ గురుకుల తాత్కాలిక అధ్యాపకుల ఖాళీ పోస్టులకు దరఖాస్తు

**సిర్గాపూర్ అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో ఖాళీ పోస్టుల్లో తాత్కాలిక ఉపాధ్యాయ, అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ హేమలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికంగా జంతు శాస్త్రం-1, పీజీటీ తెలుగు, పీజీటీ మ్యాథ్స్, పీజీటీ సైన్స్ మొత్తం నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు ఆసక్తి గల మహిళ అభ్యర్థులు ఈనెల 21వ తేదీన ఆర్.సి.ఓ ఆఫీసులో జరిగే డెమో, ఇంటర్వ్యూకు అభ్యర్థులు హాజరు కావాలన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

**-గొట్టిముక్కల వెంకటేశ్వరరావు...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొమ్మని గడ్డ లోని నల్లపోచ్చమ్మ దేవాలయంలో, దయారుగూడ పోచమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్ శ్రీనివాస్) మేకల రమేష్, కూతురు సురేష్, కృష్ణవేణి, బచ్చలి మధు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూసాపేట్ లోని కేపియం గ్రౌండ్ వద్ద, అంబేద్కర్ నగర్, జనతా నగర్, ఆంజనేయ నగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవార్లను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పోరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబు రావు తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కర్ర రవీందర్, తుకారాం, తూము మనోజ్, రవి సింగ్, ఈశ్వర్, పి. శివ, కృష్ణ ముదిరాజ్, మంగమ్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ను పరామర్శించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**

ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి అకాల మరణాన్ని చింతిస్తూ కూకట్ పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆదివారం రాజేంద్రప్రసాద్ ని వారి స్వగృహంలో కలిసి వారికి వారి



కుటుంబ సభ్యులకు మనోధైర్యము ఇచ్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన నాయకులు కొల్లి శంకర్, అడబాల షణ్ముఖ, పులగం సుబ్బు మరియు టిడిపి నాయకులు దీపక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఉమాదేవినగర్ లో ఘనంగా అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు

**-అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత:**

**-అమ్మవారి దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలి..**

**-కుత్బుల్లాపూర్ బిజెపి అసంబ్లీ కన్వీనర్ జెకె. శేఖర్ యాదవ్..**

**కుత్బుల్లాపూర్ 6(ప్రజా జ్యోతి )**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు శనివారం సాయంత్రం దుర్గామాత అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ఈ మేరకు గాజులరామారం డివిజన్ పరిధి ఉమాదేవినగరలో భద్రకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వేడుకలకు కుత్బుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు పండుగ వాతావరణం నెలకొననుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు సమ్మయ్య యాదవ్, కరుణాకర్ రాజు, కృష్ణమూర్తి గుప్తా, అశోక్ చారి, రాములు



గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్, మల్లికార్జున యాదవ్ లతో పాటు భద్రకాళి యూత్ అసోసియేషన్ సభ్యులు సాయి కృష్ణ యాదవ్, కుమార్, జగదీశ్, ఆనంద్‌రెడ్డి, మణి, కిషోర్, అరుణ్, ఉదయ్, వరుణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు..

## దుర్గమ్మవారిని కొలిచిన వారికి అంతా శుభమే

**-సకల జగత్తుకు మూలం దుర్గ దేవి. దుర్గ దేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో శ్రీ శ్రీ కనుక దుర్గ ఉత్సవ కమిటీ హేమంత్, శేఖర్ గజానంద్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ మాత మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో .సత్యం శ్రీరంగం, అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న ఆహ్వానం మేరకు అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సంస్కృతి సంప్రదయమైనా పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలు అంతా సుఖ సంతోషాలతో జీవించేలా అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ దసరా నవరాత్రుల శు



భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ నాయకులు ఎం డి మొయిజ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ ను ఆవిష్కరించిన పుల్లెల గోపీచంద్

**-దేశపు మొదటి ఇంటిగ్రేటెడ్ ప్రివెంటివ్ స్పైన్, స్పోర్ట్స్ హెల్త్ సెంటర్**

**ముషీరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**

భారత దేశపు మొట్ట మొదటి ఇంటిగ్రేటెడ్ ప్రివెంటివ్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ సెంటర్ అయిన ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ ను నగరంలో ప్రఖ్యాత బ్యాడ్మింటన్ ఛాంపియన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఎన్ష్యూర్ హెల్తీ స్పైన్ చైర్మన్ డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ బ్యాడ్మింటన్ కోచ్ శ్రీ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ ఎన్ష్యూర్ హెల్తీ స్పైన్ అనేది కేవలం క్లినిక్ మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు నడిచే ఉద్యమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)



గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు వి. చాముండేశ్వరనాథ్, హైసా జనరల్ సెక్రటరీ రామకృష్ణ లింగిరెడ్డి, ఫిన్‌లాండ్‌లోని నార్డిక్ హెల్త్‌లో శిక్షణ, విద్యా విభాగాధిపతి జోహన్నా పెంటి, ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ సహ వ్యవస్థాపకులు డా. సుకుమార్ సురా, సహ వ్యవస్థాపకుడు, సీఈఓ నరేష్ కుమార్ పగిడిమర్రి పాల్గొన్నారు.

## ఘట్కేసర్ సిఐ సైదులు సస్పెండ్ చేసిన సీపీ

**-హత్య కేసులో నిందితుడిని తప్పించినట్లు ఆరోపణలు**

**ఘట్కేసర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**

ఓ హత్య కేసులో ప్రధాన నిందితుడిని తప్పించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సీఐ సైదులును శనివారం రాచకొండ పోలీసు కమిషనర్(సీపీ) సుధీర్‌బాబు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది జూన్ 15న ఘట్‌కేసర్ మాజీ ఎంపీటీసీ గడ్డం మహేశ్ హత్యకు గురయ్యారు. హత్య కేసు దర్యాప్తులో భాగంగా సీఐ సైదులు నిందితులతో పాటు హత్యకు సహకరించిన ఆరుగురిని రిమాండ్‌కు తరలించారు. హత్య కేసులో ప్రధాన నిందితుణ్ని కేసు నుంచి తప్పించారని మృతుడి బంధువులు ఇటీవల సీపీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా సీఐ సైదులును సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్‌లో సైదులు సీఐగా ఆరు నెలలు విధులు నిర్వహించారు.



## ఎస్సీ వర్గీకరణ చేయకుండా టీచర్ పోస్టులు భర్తీ చేయడం అన్యాయం

**– మాదిగల పట్ల రేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ 9 న జిల్లా వ్యాప్తంగా మండలాలలో నిరసన ప్రదర్శన**

**– ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ**

**చేవెళ్ల అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):**
ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా టీచర్ పోస్టులను భర్తీ చెయ్యడం అన్యాయమని ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేయడమే అవుతుందని అన్నారు. మాదిగల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లు ఉందని అన్నారు. త్యాగాలు చేసి ముప్పై ఏళ్ళ పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయడం దారుణమని అన్నారు. ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ లోని మాల నాయకుల ఒత్తిడి మేరకు ఎస్సీ టీచర్ పోస్టులన్ని మాలలకు దోచిపెట్టడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని అన్నారు. దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని అన్నారు. మాదిగలను డీఎస్సీ ఫలితాలలో విస్మరించినందుకు నిరసనగా ఎనాడైతే అక్టోబర్ 9 న డీఎస్సీ ఉద్యోగస్తులకు నియామక పత్రాలు ఇస్తున్నారో అదే రోజు జిల్లాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద నల్ల జెండాలతో భారీ ప్రదర్శనలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఎంఎస్ఎఫ్ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు శంషాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల్లో నిరుద్యోగులు, విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## భవిష్యత్తు కోసం భౌగోళిక వైవిధ్యాన్ని పరిరక్షించుకోవాలి

**-దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ ప్రొ. ఎం.వేదకుమార్**

**-ఘనంగా అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే-2024**

**ముషీరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**
అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే-24 సందర్భంగా 'జియో హెరిటేజ్ ట్రయల్', 'టాక్ ఆన్ జియో డైవర్సిటీ'ని నగరంలోని ఫక్రుద్దీన్ గుట్ట(ఖాజా హిల్స్)లో దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ ప్రొ. వేదకుమార్ మణికొండ అధ్యక్షతన నిర్వహించారు. డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్తలు కమతం మహేందర్ రెడ్డి, డైరెక్టర్(రిటైర్డ్), రామోజు హరగోపాల్, కొత్త తెలంగాణ చరిత్ర బృందా చక్రిలం వేణుగోపాల్ రావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్(రిటైర్డ్) జి.ఎస్.ఐ.సోమా రామ్ మూర్తి, సీనియర్ సైంటిస్ట్,(రిటైర్డ్), హైడ్, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ ఎ.ఆర్.రామ్ రాజ్, హైడ్, సకీనా, సేవ్ రాక్స్, జనాబ్ జాజిర్ హుస్సేన్, సభ్యుడు, సాలార్జంగ్ మ్యూజియం, వేముగంటి మురళీకృష్ణ, కెటిసిబి, శోభాసింగ్, కార్యదర్శి, ఎఫ్.బి.హెచ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం.వేదకుమార్ మాట్లాడుతూ ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలిసి 2022 సం.నుంచి అంతర్జాతీయ జియో డైవర్సిటీ డేను నిర్వహిస్తున్నామని అన్నారు. దక్కన్ ప్రాంతం ముఖ్యంగా తెలంగాణ గొప్ప భౌగోళిక ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పాండవుల కొండ(పాండవుల గుట్ట)ను మాత్రమే జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించాయన్నారు. ఇప్పటికీ తెలంగాణలో మరెన్నో ప్రదేశాలు ఇలాంటి గుర్తింపుకు అర్హమైనవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ప్రసాద్, మహేందర్ రెడ్డి, పర్యాటక శాఖ అసిస్టెంట్ ప్రొ.వై.సుభాష్ రెడ్డి, రెయిన్ వాటర్ హార్వెస్ట్ నిపుణుడు జనబ్ మహమ్మద్ అఫ్జల్, జనాబ్ ఇలియాస్ ఖాన్, సేవ్ నయాఖిల్లా, లయన్ ఎస్.ధనుంజయ, పి.నరహరి, కృష్ణ, మహమ్మద్, ఒమర్ అలీ, మహమ్మద్. సర్ఫరాజ్, బస్వరాజ్, అప్పు, ఎస్.వెంకట నారాయణ, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ డైరెక్టర్ కట్టా ప్రభాకర్, ఆక్స్ ఫర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ అజీజ్ పాషా ఫిర్యాదు

**-సిపిఐ జాతీయ నేత ఫిర్యాదు నేపథ్యంలో హైడ్రా నెక్స్ టార్గెట్ హుస్సేన్‌సాగర్‌లో జలవిహార్**

**ముషీరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**
జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా కొద్ది రోజుల క్రితం ఫిర్యాదు చేసిన నేపథ్యంలో చెరువులపై అక్రమ నిర్మాణాల కూల్చివేతే లక్ష్యంగా దూసుకెళ్తున్న హైడ్రా చెరువులు, నాళాలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసే పనిలో వేగం పెంచింది హైడ్రా ఇప్పటికే అనేక అక్రమ నిర్మాణాలు నేలకూలాయి. ప్రస్తుతం కొద్ది రోజులు నిర్మాణాల కూల్చివేతకు గ్యాప్ తీసుకున్న హైడ్రా మళ్లీ విజృంభించేందుకు సిద్ధమైంది. హైడ్రా నెక్స్ ఫోకస్ హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలే అని తెలుస్తుంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో అధికారులు జలవిహార్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై డేటా సేకరిస్తున్నారు. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళు లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. ఈ క్రమంలో జలవిహార్‌కు సంబంధించి ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా నెక్స్ టార్గెట్‌గా జలవిహార్ అని తెలుస్తోంది.




## ఫతేనగర్ లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ పాండాల సతీష్ గౌడ్



**బాలానగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతంనగర్ జై దుర్గామాత వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ మేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## చిన్నప్పటి నుంచే పిల్లలకు ఇతిహాసాలు చదివించాలి

**– ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డా భాస్కర యోగి**




**చేవెళ్ల అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):**
తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు చదివించాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డా. భాస్కర యోగి సూచించారు. హిందూ ధార్మిక సమితి చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీమద్రామాయణ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 10 వరకు జరగనున్న ప్రవచనాన్ని బాల రామాయణంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ దేశాలన్నింటిలో భారత చరిత్ర ఎంతో ప్రాచీనమైనదని తెలిపారు. అనేక దేశాల చరిత్రలు కాలగర్భంలో కలిసిపోయినప్పటికీ భారత చరిత్ర మాత్రం ఇప్పటికీ వర్ధిల్లుతుందంటే ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. దేశ సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**చేవెళ్ల అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):**



కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివారం జిల్లా గ్రంధాలయాల చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా షాబాద్ మండలం ఆస్పల్లిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగంటి మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పిసిసి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. నూతనంగా ఎన్నికైన గ్రంధాలయ చైర్మన్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శంషాబాద్ లో నల్లజెండాల ప్రదర్శనను జయప్రదం చేయండి

-ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మూలి మహేష్ మాదిగ

-ఈనెల 9న జరిగే ప్రదర్శనకు వేలాదిగా తరలిరావాలి

యాచారం, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):



ఈనెల 9న శంషాబాద్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిర్వహించనున్న భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మూలి మహేష్ మాదిగ కోరారు. మాదిగల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లు ఉందని అన్నారు.త్యాగాలు చేసి ముప్పై ఏళ్ళ పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయడం దారుణమని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేయడమే అవుతుందని అన్నారు. మాదిగ విద్యార్థులు , నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




యాచారం, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):

ప్రమాదవశాత్తు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో నిత్యం రహదారులు నెత్తురోడుతున్నాయి. మల్రెగూడ రోడ్డు మార్గంలో మాల్ సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు ఆటో (బిఆర్ నెం.టీఎస్ 02 యుబి 8209) డ్రైవర్‌తో పాటు ముగ్గురు ప్రయాణికులు మల్రెగూడ నుండి మాల్‌కు వస్తున్నారు. ఇంతలో ఓ లారీ (బిఆర్ నెం. ఏపీ 12 యు 9448) అపసవ్య దిశలో పెట్రోలు బంక్ దగ్గరకు రాగానే ఆటో లారీని పక్క నుంచి ఢీకొట్టడంతో పక్కనే కూర్చున్న ప్రయాణికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతిచెందిన వ్యక్తి వీటి నగర్, మాల్ కు చెందిన గున్నాల భాస్కర్ గా గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో డ్రైవర్ తో పాటు ఇతర ప్రయాణికులకు గాయాలయ్యాయని తెలిపారు. కాగా వెంటనే మృతి చెందిన వ్యక్తిని ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించామని గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు స్పష్టం చేశారు.

## మా వాటా మాకు ఇవ్వండి లేదంటే ఉద్యమం తప్పదు

-రాజ్యాధికారం దిశగా అడుగులు

-కటకం నర్సింగరావు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



బీసీ లు సామజికంగా ఆర్థికంగా రాజకీయ గా సాంస్కృతికంగా అభివృద్ధి చెందడానికి మన ఆ లోచన కార్యక్రమం నిర్వాహ న నాగోల్ లో కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలు అక్రమాల గురించి పాలక పక్షంలో ఉన్న వారు ఏ రాజకీయ పార్టీ కూడా పట్టించుకోలేదు రాజకీయంగా రిజర్వేషన్స్ రాలేదు విద్యా వైద్యం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ లులేవు ఉన్న జనాభా ప్రకారం ప్రతి విషయంలో బీసీలకు 50 శాతం వాటా దక్కాలి 58% ఉన్న బిసి లు డిమాండ్ స్థాయి లోనే ఉన్నాం రాష్ట్రము నుండి దేశం వరకు గొప్ప సంఘటనలు నిర్వర్తించిన వ్యక్తులు జ్యోతిరావు పూలే కొండా లక్ష్మణ్ బాపూజీ చాకలి ఐలమ్మ కొమురం భీం దొడ్డి కొమురయ్య సర్దార్ సర్వాయి పాపన్న వీరంతా ఎవరు బీసీలే 2000 సంవత్సరాల క్రితమే బీసీల మంతా రాజులుగా ఉన్న మేము ఇప్పుడు బానిసలుగా ఎందుకు మారాము గుర్తుంచుకోవలసిన విషయం ఇప్పుడున్న ప్రభుత్వానికి ఈ డబ్ల్యూ ఎస్ అని గుర్తు చేస్తే అది ఎట్లుంటది అని అన్నారు సెక్రటేరియట్లో ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగుల వాటా ఎక్కడ దాగి ఉంది భారతదేశం మొత్తం మీద తెలంగాణ రాష్ట్రంలోనే బీసీలు వెనుకంజ బీసీలు జ్యోతిరావు పూలే గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉంది ఇప్పటికైనా ఐకమత్యం చాటకపోతే ముందు తరాల వారికి చావు దెబ్బ తప్పదు బీసీలు రాజ్యాధికారం పొందినప్పుడే మాత్రమే అభివృద్ధిని చూస్తాము ప్రధాన వక్తలు మాట్లాడుతూ పార్టీ నిర్మాణం చేస్తే బాగుంటుంది అని వాపోయారు ఈ కార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ కెవి గౌడ్ సోషల్ జస్టిస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేముల కొండల గౌడ్ నల్ల చక్రపాణి నరహరి ఆనందం ఆంజనేయులు కోట్ల వాసు చిన్నం శ్రీనివాస్ పర్వతం వెంకటేష్ బీసీ సంఘాలు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బరిలో ఉంటా

-జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు ప్రైవేట్ పాఠశాలల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జగ్గు మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తానని చెప్పారు. 30 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చాను అన్నారు . మంజీర అక్షర ప్రభ కార్యక్రమాలు ద్వారా వయోజనులకు విద్య బోధించానని తెలిపారు. 1994 లో ప్రైవేటు స్కూల్ ఉపాధ్యాయునిగా పనిచేసి గురునాథ విద్యాలయం స్థాపించినట్లు అన్నారు. గురునాథ విద్యాలయంలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి స్థిరపడ్డారని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల గొంతుక శాసనమండలిలో వినిపించాలని అందరి కోరిక మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతోనే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకటే గ్రూపు, అందరం కలిసికట్టుగా పోరాడి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సత్తయ్య, పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం ప్రతినిధులు సంపత్ కుమార్, సత్యం, కృష్ణమాచారి, హనుమంత రెడ్డి, రమేష్,సంతోష్ కుమార్, ఎజాస్ అహ్మద్, చల్ల శ్రీనివాస్ రెడ్డి,భగవాన్ రెడ్డి,హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అరచేతిలో ఆరు అంగుళాల అద్భుత బతుకమ్మను రూపొందించి

-ఆడపడుచులకు అంకితమిచ్చిన: రామకోటి రామరాజు

-1000కీ పైగా బంగారం, వెండి వర్ణం గల పూసలతో బతుకమ్మ

రాయపోల్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి





బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అరచేతిలో ఆరు అంగుళాల బతుకమ్మను బంగారం, వెండి వర్ణం గల పూసలను వెయ్యికి పైగా ఉపయోగించి అత్య అద్భుతంగా తయారుచేసి ఆదివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తెలిగింటి ఆడపడుచులకు అంకితమిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి అందించే పండుగ, మన సాంస్కృతీ, సాంప్రదాయాలు తెలిపే గొప్ప పండుగ మన బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, జీవన విధానానికి ప్రతీకగా నిలిచేదే బతుకమ్మ పండుగన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

-ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట( నంగునూరు)ప్రజాజ్యోతి:

శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి అన్నారు ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు లో భాగంగా నంగునూరుమండలం లోని పాలమకుల, అక్కెనపల్లి, కొండంరాజుపల్లి,ఖాతా, అంక్షపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గ దేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో మీరు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు ,ఈ కార్యక్రమంలో యేళ్ల మాధవ రెడ్డి, మాజీ సర్పంచ్లు దశమంత రెడ్డి, అక్కెనపల్లి వెంకటేష్,మాజీ ఉప సర్పంచ్లు ఓజల్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి పబ్బ అనంతరాజయ్య పరమేశ్వర్ నరసింహారెడ్డి సాయి రెడ్డి శ్రీకాంత్ రమేష్ పరశురాములు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డుల ప్రదానోత్సవం

- పాల్గొన్న రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ మంచనపల్లి శ్రీనివాస్

పరిగి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):

తిరుపతిలో బహుజన సాహిత్య అకాడమీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ ఎనిమిదవ నేషనల్ కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేత వివిధ రంగాల్లో విశేషంగా కృషి చేసిన వారికి అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ మల్లేష్ రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ మంచనపల్లి శ్రీనివాస్ జిల్లా సెలక్షన్ కమిటీ మెంబర్ పోతిరెడ్డి పాలెం శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఎక్స్ డివిఎంసి మెంబర్ నక్క రమేష్ బాబుకు అంబేద్కర్ జాతీయ అవార్డు దోమ, ఎర్రవల్లి ప్రదీప్ జాతీయ అంబేద్కర్ నేషనల్ అవార్డు చేవెళ్ల, దౌల్తాబాద్ మండలం చిట్టి చెందుకు జాతీయ అంబేద్కర్ నేషనల్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అల్లా రాధాకృష్ణన్ మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం అదేవిధంగా అందరి విద్య కోసం ప్రతి ఒక్కరూ పాటుపడి చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని అంబేద్కర్ ఆశయాలు కనుగుణంగా వారి యొక్క సిద్ధాంతాన్ని ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకుపోయి బహుజన రాజాధికారం కోసం పనిచేయాలని అందుకోసం మహనీయులు కలగనటువంటి సమసమాజ స్థాపన కోసం మీ వంతు పాత్ర ఎప్పుడు ఉండాలని తెలియజేశారు.




# టాస్క్ ఫోర్స్ దాడిలో బయటపడ్డ నకిలీ బ్యాటరీ వాటర్, కల్తీ యాసిడ్

-వివరాలు తెలిపిన ఎస్ఐ కే అరుణ్ కుమార్

నవాబుపేట్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)

మనిషి కష్టపడకుండా సులభంగా డబ్బులు సంపాదించాలని అత్యాశతో అక్రమాలకు పాల్పడుతున్న సంఘటనలు కోకొల్లలు.సులభంగా డబ్బులు సంపాదించాలని అత్యాశకు పోయిన వ్యక్తి టాస్క్ ఫోర్స్ పోలీసులు జరిపిన దాడిలో చట్టము చేతిలో చిక్కిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలమడ గ్రామంలో చోటుచేసుకుంది. నవాబుపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని మూలమాడ గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా ఓ ఇంట్లో అక్రమంగా బ్యాటరీ నకిలీ వాటర్ బాటిల్స్ ను తయారు చేస్తున్నారని పక్కా సమాచారంతో ఆదివారం టాస్క్ ఫోర్స్, పోలీసులు జరిపిన దాడిలో 180 కాటన్ ల నకిలీ బ్యాటరీ వాటర్, యాసిడ్ బాటిల్స్ కాటన్ లు పట్టుపడడం జరిగిందన్నారు. ఒక్క 180 కాటన్ లలో 50 కాటన్ ల యాసిడ్ బాటిల్స్, 134 కాటన్ల బ్యాటరీ వాటర్ బాటిల్స్ పట్టుపడటం జరిగిందన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో సులభంగా డబ్బులు సంపాదించాలని అత్యాశతో మూలమాడ గ్రామానికి చెందిన బంట్వారం భోజిరెడ్డి తన ఇంట్లో నకిలీ బ్యాటరీ డిజిటల్ వాటర్, యాసిడ్ ల ను తయారు చేస్తున్నారని సమాచారం ఉందని తెలిపారు. పక్క సమాచారం తోనే ఆదివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, నవాబుపేట్ పోలీసులు వారి ఇంటి పై దాడులు జరిపి సుమారు 134 కాటన్ ల నకిలీ బ్యాటరీ డిస్టిల్ వాటర్ బాటిల్స్, 50 కాటన్ల యాసిడ్ బాటిల్స్ కాటన్ లను టీఎస్ 34 టీ 7010 నెంబర్ గల అశోక్ లిలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు. ఈ నకిలీ బ్యాటరీ వాటర్ ను కాళీ బాటిల్స్ లో నింపి తాండూర్ తదితర ఆటోమొబైల్స్ దుకాణాలలో అధికంగా ఉండే చోట అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఈ పట్టుబడిన నకిలీ వాటర్ సుమారు 90 వేల విలువ కలిగి ఉంటుందని అన్నారు. అక్రమ బ్యాటరీ వాటర్ తయారు చేస్తున్న బంట్వారం భోజిరెడ్డి, వాహన యజమాని రవికిరణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. డబ్బులు సులభంగా సంపాదించాలని ఈ విధంగా ఎవరైనా అక్రమ వ్యాపారం చేస్తే ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# పీజేఆర్ స్టేడియంలో బతుకమ్మ సంబురాలు

-పూజిత జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ స్టేడియంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలు పిజేఆర్ స్టేడియం లో ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయాలతో రకరకాల పువ్వులతో బతుకమ్మ పాటలతో తెలంగాణ ఆడపడుచులు ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం

-పూజలో పాల్గొన్న బెల్దే నరేష్ సౌజన్య దంపతులు

మర్కూక్ అక్టోబర్ 06(ప్రజాజ్యోతి )



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నాలుగవ రోజు పూజలో బెల్దే నరేష్ సౌజన్య దంపతులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారి టోకెన్ చీర 101 రూపాయలతో టోకెన్ తీసుకుని భక్తులు అమ్మవారి కృపాకటాక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవ సమితి వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు దేశాయి కార్తీక్ శర్మ,శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక



చిన్నకోడూర్ , అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) :

మండల కేంద్రంలోని ఆదివారం రోజు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు దాచారంఎల్లయ్య,పిట్ల .శివరామకృష్ణ, ఉపాధ్యక్షులుగా గుడిమల హనుమంత్ , ప్రధాన కార్యదర్శిగా గుడిమళ్ల పవన్, కోశాధికారిగా పిట్ల.నర్సింలు, జనరల్ సెక్రెటరీ ఎలుక నాగరాజ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆరుట్ల స్వామి,కార్యవర్గ సభ్యులు ఎలుక. పోచయ్య, ఆరుట్ల కనకయ్య, పిట్ల సాంబయ్య, ఖడ్గం సాయిలు, ఎలుక కిష్టయ్య, గుడిమల్ల మల్లేశం ఎన్నికయ్యారు.

# తాండూర్ నర్సింగ్ హోమ్ లో గర్భిణి మహిళ మృతి






**-ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన**

**తాండూరు అక్టోబర్ 6 ప్రజా జ్యోతి:-**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్ళిన గర్భిణీ స్త్రీ వైద్యం వికటించి మృతిచెందడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వివరాల్లోకి వెళితే తాండూరు పట్టణం ఇంద్రానగర్ కు చెందిన అక్షిత అనే 5 నెల గర్భిణీ స్త్రీ పట్టణంలోని తాండూర్ నర్సింగ్ హోమ్ (ప్రైవేటు)లో చేరింది. అయితే, వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందిందని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు, కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు..మృతికి కారకులైన వైద్యులపై చర్యలు తీసుకోకుని గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వెన్నెముక సమస్య ఉందని ఇదివరకు చికిత్స చేసిన వైద్యులు గర్భిణీ స్త్రీ కి ఉన్న సమస్య పట్ల వివరించినట్లు తాండూర్ నర్సింగ్ హోమ్ వైద్యురాలు వివరించేది. గర్భిణీకి గుండెపోటు వచ్చి మృతి చెంది ఉంటుందని వివరించంది ఏ విధమైన వైద్యం చేయలేదని తనది ఏం ఎలాంటి తప్పిదం లేదని వివరించింది.

## రౌడీ, సస్పెక్ట్ షీట్ కలిగిన వారికి కౌన్సిలింగ్




**నవాబుపేట్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)**

వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రౌడీషీట్, సస్పెక్ట్ షీట్ కలిగిన వారికి మోమిన్పేట్ సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ కే అరుణ్ కుమార్ లు కలిసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. రానున్న ఎన్నికల్లో ఎటువంటి నేరారోపణలలో పాల్గొనకూడదని తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గొడవల జోలికి వెళ్లకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. వీరందరిపై ఎల్లప్పుడూ ప్రత్యేకంగా నిఘ ఉంటుంది అనే తెలిపారు. సత్ప్రవర్తనతో శాంతియుతంగా సమాజంలో ఉండాలన్నారు.

# నూతన గ్రంథాలయ చైర్మన్ కి బాల్యమిత్రుల ఘన సన్మానం

**కొడంగల్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి న్యూస్ :**

వికారాబాద్ జిల్లా నూతన గ్రంథాలయ చైర్మన్ గా రాజేష్ రెడ్డి నియామకంతో బాల్యమిత్రులు శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామన్నారు. వికారాబాద్ జిల్లా నూతన గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి సొంత గ్రామం కొడంగల్ నియోజకవర్గం బొమ్రాస్పేట్ మండలము చౌదర్పల్లి గ్రామం రాజేష్ రెడ్డి చదువు మొత్తం కొడంగల్ మండల కేంద్రంలో కొనసాగింది. తదనంతర కాలంలో తనదైన శైలిలో రాజకీయాలలో రాణించడంతో రేవంత్ రెడ్డి తగిన గుర్తింపుని ఇచ్చారని రాజేష్ రెడ్డి బాల్యమిత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు . కార్యక్రమంలో పాల్యమిత్రులు వికారాబాద్ జిల్లా



డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ , జగదీష్ కుమార్ దాగా , అనంత చారి, నిరంజన్ రెడ్డి, నందారం మధుసూదన్ గుప్తా, వెంకటరత్నం, తదితర బాల్యమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం తో డివైడర్ ను ఢీకొని వ్యక్తి మృతి

**పరిగి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):**



పరిగి పట్టణంలో కొడంగల్ చౌరస్తా సమీపంలో శనివారం రాత్రి వ్యక్తి ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా కుక్కలు అడ్డం రావడంతో తప్పించబోయి డివైడర్ ను ఢీకొని మరణించాడు. పరిగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పరిగి మండలం, నరసయ్య గూడెం కు చెందిన ప్యాట రమేష్ (32) శనివారం రాత్రి 11 గంటల సమయం లో ద్విచక్ర వాహనంపై తన ఊరికి వెళ్లే క్రమంలో కొడంగల్ చౌరస్తా దగ్గర పూజ హార్డ్వేర్ ముందు అతని వాహనానికి కుక్కలు అడ్డం రావడంతో వాటిని తప్పించబోయి అదుపు తప్పి డివైడర్ ను ఢీకొని కింద పడడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పేట రమేష్ తల్లి సుగుణమ్మ సంఘటనానికి చేరుకొని తీవ్రగాాలైన రమేష్ ను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే అతడు మరణించాడని డాక్టర్లు చెప్పారు. మృతుడు ప్యాట రమేష్ తల్లి సుగుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

# నేవి రాడార్ పేరుతో దామగుండం అడవులను ధ్వంసం చేయవద్దు

**-ప్రకృతి విధ్వంసం జరుగుతే మానవాళికే ముప్పు సిపిఐ పార్టీ మరియు అనుబంధ సంఘాల నాయకులు:**

**కొడంగల్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి న్యూస్ :**

నేవి రాడర్ పేరుతో దామగుండం అడవులను ధ్వంసం చేయవద్దని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి భాషా పద్మ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ అన్నారు. ఆదివారం దామగుండం అడవులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామగుండం అడలను తొలగించడం వల్ల ఈ ప్రాంతం ఎడారిగా మారుతుందని ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ఈ ప్రాంతానికి ఈ అడవులే వర్షాధారానికి కారణమని అన్నారు. దామగుండం అడవులను తొలగించడం వలన వన్యప్రాణులకు జీవనాధారం లేకుండా పోతుందని ఆక్సిజన్ లభించకపోవడమే కాకుండా ప్రకృతి విధ్వంసం జరుగుతుందన్నారు. రాడర్ నిర్మాణంతో ఈ ప్రాంతంలో రేడియేషన్ పెరుగుతుందని అన్నారు. చెట్లు లేని



ప్రాంతాలను చూసి అక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఉన్న అడవులను తొలగిస్తే ఇలాంటి అడవులను ఏ ప్రభుత్వాలైన నిర్మించలేవు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి. సిపిఐ కార్యవర్గ సభ్యులు పీర్ మహీమూద్. వెంకటేష్. భీమేష్. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిష్టమ్మ గుడి తండాలో బతుకమ్మ సంబరాలు



**పరిగి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):**

పరిగి మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు కిష్టమ్మ గుడి తండాలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. తీరొక్క రంగురంగుల పూలతో మహిళలు బతుకమ్మను అలంకరించి పుజలు చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలకు నిలువుటద్దం బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు

**-డ్రైవర్ పై కేసు నమోదు**

**తాండూర్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి:-**



వికారాబాద్ జిల్లా తాండూరు మండలం నారాయణపూర్ గ్రామ సమీపంలోని నదిలో నుంచి ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను కరణ్ కోట్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 34డి 9905 గల ఇసుక ట్రాక్టర్ కు ఇసుక తరలించేందుకు ఎలాంటి అనుమతులు పత్రాలు లేకపోవడంతో అట్టి ట్రాక్టర్లు కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. అలాగే ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నేడే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి,అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)**

కల్వకుర్తినియోజకవర్గం లో నేడు మధ్యాహ్నం1:30 నిమిషాలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 70 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పనులకు శంకుస్థాపనలు మరియు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు ఈ పర్యటనను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ,రాజేష్ రెడ్డి, నలుగురు ముఖ్య నాయకులు పాల్గొన్న ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి విజయ్



కుమార్ రెడ్డి, కౌన్సిలర్ బాలు నాయక్, రవీందర్, యువజన కాంగ్రెస్ నాయకులు సంతు యాదవ్, పుస్తకాల రాహుల్, జమ్ముల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీ మల్లురవి పర్యటనలో అస్వస్థకు గురైన మాజీ జడ్పీ చైర్మన్ సరిత భర్త తిరుపతయ్య

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 06:**



ఆదివారం రోజున అలంపూర్ లో దసరా శవనవరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ శాసన సభ్యుడు డాక్టర్ మల్లు రవి,జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం గద్వాల మాజీ జెడ్పీ చైర్మన్ భర్త తిరుపతయ్య సడన్ గా ఆ స్వస్థతకు గుడి కావడం జరిగింది. వెంటనే తిరుపతయ్యను మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మరియు మల్లు రవి కలిసి అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి కర్నూలుకి మెరుగైన చికిత్స నిమిత్తం పంపించడం జరిగింది. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,సాయంత్రం మంత్రి పర్యటన కార్యక్రమం ముగిసిన అనంతరం సంపత్ కుమార్ తిరుపతయ్యని కర్నూల్ లోని



అమీలియా హాస్పిటల్ లో కలిసి వారి స్థితిగతులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి తిరుపతయ్యకి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.డాక్టర్ కూడా కూడా తిరుపతయ్యకి ఎలాంటి సీరియస్ లేదు ఏమి ఇబ్బంది పడాల్సిన అవసరమే లేదు అని డాక్టర్ చెప్పడం జరిగింది. వీరి వెంట అలంపూర్ నియోజకవర్గ మండల అధ్యక్షులు,జిల్లా నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నవరాత్రులు



**-లలితా దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 06:**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. 4వ రోజు దుర్గామాతను లలితా దేవిగా అలంకరించారు..సోమిశెట్టి రవికుమార్ రమాదేవి,కిషోర్ స్వర్ణలత దంపతులతో నాలుగవ రోజు నవగ్రహ యాగాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కమిటీ సభ్యులు దొడ్ల ఇందుమతి, ఎలిమే ఈశ్వరయ్య,భూపాల్ రెడ్డి,సహాయ అర్చకులు ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు. రాఘవేంద్ర కాలనీలోని రోడ్ నెంబర్ 2 లో బజరంగ్ యువత బృందం సభ్యులు జే.శివ రాములు బేబీ శ్రీ దంపతులతో దుర్గామాత పూజలు జి. శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు విగ్రహ దాతలు శివ,రఘురాం, నిఖిల్ పూజలలో



పాల్గొన్నారు.రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1 లో అయ్యప్ప దేవాలయ ప్రధాన అర్చకులు గర్వమతం విజయకుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహ రత్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రెబల్స్ యూత్,అయోధ్య యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలలో మహిళలు,చిన్నారులు బతుకమ్మ కోలాటాల మధ్య ఉత్సాహంగా కార్యక్రమాలను నిర్వహించారు.దుర్గ మాత మండపాలలో ప్రత్యేకంగా దుర్గా పూజలు,కుంకుమార్చనలు, భజనలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు,ప్రాంత ప్రజలు,కాలనీవాసులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చోరీకి గురైన మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన పోలీసులు




**కొడంగల్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి న్యూస్:**

చోరికి గురైన సెల్ ఫోన్ ను సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి దుండగుల చేతి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని బాధితులకు అందించినట్లు ఎస్సై జివి సత్యనారాయణ తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ హస్నాబాద్ గ్రామానికి చెందిన రాజేందర్. ప్యాలమది గ్రామానికి చెందిన మల్లేష్ లు తమ సెల్ ఫోన్ చోరీ జరిగిందని కోడంగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో సెల్ ఫోన్ వివరాలను సీఈఐఆర్ వెబ్సైట్ నందు ఐఎంఐ నెంబరు, మిగతా వివరాలు నమోదు చేసి రిజిస్టర్ అయినా ఒక ఐడి ద్వారా మొబైల్ ను ట్రాక్ చేయడంతో చోరీకి గురైన సెల్ ఫోన్ ను పట్టుకున్నామన్నారు, ఆదివారం ఎస్సై సత్యనారాయణ చేతుల మీదుగా బాధితులకు అందించామన్నారు, సెల్ ఫోన్ పడిపోయిన, చోరీకి గురైన వివరాలను తప్పనిసరిగా సీఐఆర్ వెబ్ సైట్ లో నమోదు చేసి పోలీసు అధికారులను సంప్రదించాలన్నారు, ఈ వెబ్సైట్ ద్వారా తిరిగి ఫోన్ ను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి దర్శనం ఇచ్చిన అమ్మవారు



**ధారూర్ అక్టోబర్ 06(ప్రజా జ్యోతి)**



మండల పరిధిలోని ఆయా గ్రామాలలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.నాలుగ వ రోజు అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ దేవి రూపంలో దర్శనం ఇచ్చారు.వేద పండితులు, భక్తులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారి మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు.ధారూర్ మండల కేరెల్లి గ్రామంలో ప్రతి కుటుంబం నుంచి రోజుకు ఒకరు ఇద్దరు దంపతులు చొప్పున పీటల మీద కూర్చొని అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం తీర్థ,ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువతి యువకులు యువత గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరజీ లక్ష్మి దేవమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):**

ఇటీవలే మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ గారికి వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి నివాళులు అర్పించారు.బిఆదివారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ్ సాయి మండపంలో ఏర్పాటు చేసిన పాల్గొన్న ఆయన అమరజీవి లక్ష్మీదేవమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు.పార్టీ అభ్యున్నతికి లక్ష్మీదేవి అమ్మ చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షునిగా నాగరాజు గౌడ్**



**కల్వకుర్తి అక్టోబర్ 6 ప్రజా జ్యోతి**

మిత్ర ఫౌండేషన్ రెండో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు నూతన మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడిగా నాగరాజుగౌడ్, ఉపాధ్యక్షుడు గాదెల శ్రీధర్,కార్యదర్శిగా మాకం రమేష్ , కోశాధికారిగా పుట్టోజు శ్రీకాంత్, ని ఏకగ్రీవంగఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులు హరీష్ నేత ,రసూల్ ఖాన్, జగన్ గౌడ్, గంగాపురం శ్రీకాంత్ ,నరేష్ నియమించారు అనంతరం నూతన కమిటీకి మాజీ అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతనుఅప్పగించినందుకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు మిత్ర ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**-మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తాళ్ల సురేష్ గౌడ్**



**కల్వకుర్తి అక్టోబర్ 6( ప్రజా జ్యోతి):**

యువత చదువుతో పాటు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మాజీ రైతు సమన్వయ సమితి తాళ్ల సురేష్ గౌడ్ పేర్కొన్నారు.ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో తర్మికల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంటు కు క్రీడాకారులకు టీ షర్టులను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గ్రామస్థాయి నుంచి క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తాళ్ల సేవా సమితి సభ్యులు దేవయ్య, మాణిక్యరావు, బచ్చలకూర, రమేష్, గొడుగు రవి, కృష్ణ, మహేష్, సురేష్, శ్రీశైలం,శివ గౌడ్, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి





**-ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం**

**-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-06 అక్టోబర్:**

అభివృద్ధిలో ఇందిరమ్మ రాజ్యం మే ప్రధాన లక్ష్యమని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణం లోని 12వ వార్డులో హై మ్యాక్స్ లైట్లు ప్రారంభిచి, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కౌన్సిలర్ మోతి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మునిసిపాలిటీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించార.పలువురు మహిళలు మంచినీటి సమస్య,ఇంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని వారి నుండి వినతులను స్వీకరించి ముఖ్యమంత్రి,మంత్రి, అధికారుల సహాయంతో కాలనిలోని సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ



కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ మోతి కుమార్,రాధాకృష్ణ, హబీబ్,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంజనీ మాత సేవ సమితి ఆధ్వర్యంలో ..శరన్నవరాత్రి ఉత్సవాలు



**-శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

దసరా పండుగ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అచ్చంపేట కేంద్రంలోని శ్రీ ఆంజనేయ అయ్యప్ప స్వామి దేవాలయంలో అంజలి మాత సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా భక్తులకు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు, కవి కళాకారుడు సామాజిక నేత మండికారి బాలాజీ దంపతులు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి, శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇద్దరు దంపతులు కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా రాష్ట్ర రెస్టారెంట్ మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గండోల్ల దామోదర్ గౌడ్ హాజరై, శరన్నవరాత్రి ఉత్సవాలను తిలకించారు.



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వచ్చే భక్తుల సేవార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమని అంజని మాత సేవాసమితి అధ్యక్షులు రాజపుత్ర సునీత భాయ్ వివరించారు. అదేవిధంగా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలు సాయంత్రం వేళ బతుకమ్మ ఆటలతో పాటు వివిధ రకాల సాంస్కృతిక కలలు ఎంతోగానో భక్తులకు ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాల్లో రాజపుత్ర సునితా బాయ్, కోశాధికారి శివ కృష్ణవేణి, ఓబుల శెట్టి హేమలత, చంద్రకళ, మంగమ్మ, గోరక్ష ప్రముఖ రంగినేని రవీందర్ ఓబుల శెట్టి హరికృష్ణ కన్నోజు ప్రసాద్ నవరాత్రి ఉత్సవాల కన్వీనర్ బీసం ఆంజనేయులు, అంజలి మాత సభ్యులు తన్నోజు ప్రతి అశ్విని, వైష్ణవి, మంజుల, లతా రెడ్డి, కవిత , శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అడ్డాకులలో క్రికెట్ పోటీలు ప్రారంభం

**అడ్డాకుల, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)**

దసరా పండగ ఉత్సవాలను పురస్కరించుకొని అడ్డాకుల మండల కేంద్రంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఖాజ మైనుద్దీన్ లు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల శ్రీనివాసరెడ్డి, కొటాలమేఘనాథ్, భాను యాదవ్, ప్రవీణ్ చారి, రాజు, తిరుపతి యాదవ్, స్టీఫెన్, వివిధ గ్రామాల క్రికెట్ ప్లేయర్లు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి నరసింహస్వామి అవతారంలో భక్తులకు దర్శనం



-4వ రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి వైభవంగా సూర్యప్రభ,చంద్రప్రభ వాహన సేవ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి):

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి సూర్య,చంద్రప్రభ సేవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడ కొలువైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో 4వ రోజు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారు భక్తులకు నరసింహస్వామి అవతారంలో దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు తెల్లవారుజామున స్వామివారికి తులసి అర్చనతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించి సూర్యప్రభ వాహనసేవా అత్యంత వైభవంగా నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామున నుండి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకుంటున్నారు. సాయంత్రం 6:30 నిమిషాలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రాహ్మణులు,మహిళలు, భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య చంద్రప్రభ వాహన సేవ



వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను ఆలయంలోకి తీసుకువెళ్లి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం స్వామివారికి అష్టావధాన సేవ బ్రాహ్మణ మహిళలచే సంగీత సేవ తోపాటు చిన్నారులచె శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తి గీతాలపై నృత్య సేవ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ జోషి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు శరన్నవరాత్రులు పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

-లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ తెప్ప శీను

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 06:

నిరుపేదలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ తెప్ప శీను అన్నారు.కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్ లో రీజియన్ మీట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో 11 క్లబ్ ల అధ్యక్షులు,కార్యదర్శులు,జోన్ చైర్మన్లు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని క్లబ్ ల ద్వారా చేసిన సేవ కార్యక్రమాలను రీజియన్ చైర్మన్ కు అందించారు.అనంతరం రీజియన్ చైర్మన్ తెప్ప శీను మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రాంతాలలో నిరుపేదలకు సేవలు అందించడం అదేవిధంగా వారికి అందుబాటులో హెల్త్ క్యాంపులు,విద్యారంగంలో నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడం ముఖ్యంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు,ఓల్డ్ ఏజ్ హోమ్లకు కావలసిన నిత్యావసర సరుకులు ఇవ్వడం అనేక సహాయ కార్యక్రమాల సేవలు అందించడమే లయన్స్ క్లబ్ సేవలకు నిదర్శనమని అన్నారు. అనంతరం విశిష్ట సేవలు




అందించిన అధ్యక్షులు, కార్యదర్శులు,జోన్ చైర్మన్ లకు రీజియన్ చైర్మన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు బహుకరించారు.ఈ సమావేశంలో జోన్ చైర్మన్లు శివశ్రీను,జనార్దన్ రెడ్డి,గంధం రమేష్, అమంగల్ క్లబ్ సభ్యులు జూలూరి రమేష్,రాం రెడ్డి,రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# వాసవి మాతను దర్శించుకున్న న్యాయ మూర్తులు



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 06 :

జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా 54వ దేవి శరన్నవ రాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి.ఈ ఉత్సవాలలో ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా మహిళా న్యాయమూర్తులు



సబిత,మౌనిక లు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో న్యాయమూర్తులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కోర్టు సిబ్బంది కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ డిగ్రీ అడ్మిషన్ గడువు పెంపు

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 06:

2024-25 సంవత్సరానికి గాను అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో అడ్మిషన్లకు మరోసారి గడువును పొడిగించిందని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మండే అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ 15 వరకు ఆన్లైన్ లో అడ్మిషన్ పొందాలని,ఇంటర్ లేదా ఏదైనా రెండేళ్ల డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారు డిగ్రీ దరఖాస్తులకు అర్హులని అన్నారు.పూర్తి సమాచారం కోసం 7382929779 నంబర్ను లేదా కళాశాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# నేడు జిల్లాలో మంత్రి కొండా సురేఖ పర్యటన

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 06:

రాష్ట్ర పర్యాటక,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించను న్నారని జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఉదయం 12 గంటలకు హైదరాబాద్ బేగంపేట నుండి బయలుదేరి ప్రత్యేక హెలికాప్టర్లో 12:50 నిమిషాలకు అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకుంటారని అనంతరం రోడ్డు మార్గాన ఉమామహేశ్వర దేవాలయాన్ని చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారని, అక్కడి నుండి రోడ్డు మార్గాన అచ్చంపేటకు చేరుకుని భోజనానంతరం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

# చేవెళ్లలో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే యాదయ్య



చేవెళ్ల అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):

చేవెళ్లలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య రచ్చబండ దుర్గామాతను దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని చేవెళ్ల ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని ప్రార్థించానన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మంగలి యాదగిరి, బండారి ఆగి రెడ్డి, దండు సత్యం, బ్యాగరీ నరసింహులు, భవాని మాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర ఓబన్న సేవలు గుర్తించాలి

**– కొల్చారం వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు**

**కొల్చారం,(ప్రజాజ్యోతి ) అక్టోబర్ 6:**



రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర ఓబన్న సేవలు గుర్తించి, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్ కోరినట్లు కొల్చారం మండలం వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జగద్గిరిగుట్టలో వడ్డేర సంఘం సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య, స్థానిక కార్పోరెటర్ దండుగుల జగన్ తో పాటు కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపేటి రాజు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరుపేటి జైపాల్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సమకాలీనుడని, దేశ స్వాతంత్రం కొరకు తిరుగులేని పోరాటం చేసిన యోధుడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు రాజీలేని పోరాటం చేసిన ధీరుడు అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ మీద వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు కొమ్ము రాజుల శేఖర్, రాష్ట్ర సెక్రెటరీ శివరాత్రి వెంకటేష్, రాష్ట్ర కార్మిక శాఖ నాయకులు కొమ్మరాజల శ్రీనివాస్, కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపేటి రాజు, నాయకులు భాగయ్య, శేఖర్, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :**

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. దుర్గ నవరాత్రుల సందర్భంగా ఏఎస్ రాజు నగర్ లో ఏర్పాటైన దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురందరెడ్డికి ఏ ఎస్ రాజు నగర్ కమిటీ సభ్యులు రాజు, నాయుడు, శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారిని నవరాత్రుల సందర్భంగా దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి లక్ష్మి, చంద్రశేఖర్, బ్రహ్మానంద రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ రహదారుల్లో చెక్ పోస్టులు ఎత్తివేయాలి

**-దేవాదాయ శాఖ మంత్రీ కొండ సూరేక అక్రమ చెక్ పోస్టులను ఎత్తి వెయ్యాలి.**

**-తెలంగాణ రాష్ట్ర శివసేన పార్టీ అధ్యక్షుడు సింకారి శివాజీ**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 6( ప్రజా జ్యోతి ప్రతినిధి)**




గత ప్రభుత్వాలు ఆలయాలకు వెళ్లే రహదారుల్లో ఫారెస్ట్ అధికారులు భక్తుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడం సరైనది కాదని తెలంగాణ రాష్ట్ర శివసేన అధ్యక్షుడు సింకారిశివాజీ పేర్కొన్నారు . ఆదివారం శివసేన పార్టీ అధ్యక్షుడు శివాజీశివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆదివారం ఒక ప్రకటన సింకారు శివాజీ మాట్లాడుతూ ఉమా మహేశ్వరం, మద్దిమడుగు దేవాలయాలకు వెళ్లే రహదారులలో ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన అక్రమ చెక్ పోస్టులను ఎత్తి వెయ్యాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వ హయాంలో ఫారెస్ట్ అధికారులు దేవాలయాలకు వెళ్లే రహదారులలో ఫారెస్ట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి వాహనాల దగ్గర డబ్బులు వసూలు చెయ్యడం వ్యతిరేకిస్తు ఎన్నో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామనీ తెలిపారు. ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా కోన సాగుతున్న సమయంలో చెక్ పోస్టుల దగ్గర కొన్ని నెలల వరకు వాహనాల దగ్గర డబ్బులు వసూలు చెయ్యడం ఆపేసి తిరిగి మల్లీ వసూలు చెయ్యడం ప్రారంభం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అక్రమంగా ఏర్పాటు చేసిన అక్రమ చెక్ పోస్టులను ఎత్తి వెయ్యాలని డిమాండ్ చేస్తూ జరిగిన ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చంపేట శాసన సభ్యులు వంశీ క్రిష్ణ, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి చెక్ పోస్టులను ఎత్తి వెయ్యాలని డిమాండ్ చేసిన సంఘతీ గుర్తు చేసారు. అక్రమంగా భక్తుల వాహనాల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారనీ ఒక టీవి చర్చా కార్యక్రమంలో కుడా మల్లు రవి మాట్లాడటం జరిగిందనీ ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చెక్ పోస్టులను ఎత్తి చేస్తామని చెప్పిన మాట పైన ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. అచ్చంపేట శాసన సభ్యులు వంశీ క్రిష్ణ కుడా అక్రమంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల పైన పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేసారు. ఉమా మహేశ్వరం దేవాలయంను సందర్శనకు వస్తున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రీ కొండ సూరేక హిందు సమాజం మనోభావాలను గౌరవించి అక్రమ చెక్ పోస్టులను ఎత్తి వేసే విధంగా కృషి చెయ్యాలని విజప్తీ చేసారు. ఫారెస్ట్ అధికారులు భక్తుల వాహనాల దగ్గర వసూలు చేసిన ప్రతీ ఒక్క రూపాయి దేవాలయల హుండీలో వెయ్యాలని డిమాండ్ చేసారు. హిందు సమాజం మనోభావాలను గౌరవించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఉండాలని తెలంగాణ రాష్ట్ర శివసేన అధ్యక్షుడు శివాజీ కోరారు.

# అన్నపూర్ణదేవి అలంకరణలో దర్శనమిచ్చిన వాసవి మాత

**-నిత్య పూజలతో సుఖసంతోషాలు**

**-అలరించిన నృత్య నాటక ప్రదర్శన**

**-పూజలలో పాల్గొన్న మహిళ న్యాయమూర్తులు**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 06**



జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవి 54వ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.విశేష పూజా కార్యక్రమాలలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి మోటమర్రి సబితా మహీధర్,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి మౌనిక శ్రీ విక్రమ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నివాహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు బిల్లకంటి హరిబాబు దంపతులతో పాటు ఉత్సవ కమిటీ ఆలయ ప్రధాన అర్చకులు జోషి పాండురంగయ్య శర్మలు పూర్ణకుంభంతో న్యాయమూర్తులకు స్వాగతం పలికి అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్య పూజలతో ఈ ప్రాంతం సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు,అనేకమంది జంటలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆలయ ఆవరణలో విశేషాల తులసి అర్చన,పంచ హారతులు డో లోస్తవం,పల్లకి సేవ అనంతరం లక్ష పుష్పార్చన నిర్వహించారు.డాక్టర్ హరిప్రియ రోహిత్ కుమార్ ఆధ్వర్యంలో వెల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు,పాటలు మరియు నిత్య పోటీలు నిర్వహించారు.డైనమిక్ మహిళ సిండికేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య నాటిక ప్రదర్శన భక్తులను అలరించింది.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆకుతోట మధుమోహన్, సూరంపల్లి రాధాకృష్ణ, కొత్ర బాలరాముడు,డి వి.నారాయణ,శరత్ బాబు,మిడిదొడ్డి నీలకంఠం, బిల్లకంటి నందు పాల్గొన్నారు.

